నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం అక్టోబర్ 10 2025
suryachitramagazine@gmail.com








# ప్రమాదమా.. ప్రభావమా..?

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం అక్టోబర్ 10 2025



**ఇటీవలే కర్ణాటకకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు కొందరు ఏఐ (కృత్రిమ మేధస్సు) టెక్నాలజీ వాడి లవ్ యు అనే సినిమా తీశారు. ఒక గదిలో కూర్చుని రెండు మూడు కంప్యూటర్లు, లాప్ టాపులు ముందేసుకుని దీన్ని పూర్తి చేశారు. అక్షరాలా ఈ ప్రాజెక్టుకైన ఖర్చు కేవలం 10 లక్షల రూపాయలు. నమ్మశక్యంగా లేకపోయినా ఇది నిజం. ఒక ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయడానికి అయ్యే వ్యయం కన్నా ఇది చాలా తక్కువ. సెన్సార్ యు/ఏ ఇస్తే ఒక థియేటర్లో రిలీజ్ చేశారు. ఆ రకంగా ఇండియాలోనే మొదటి ఏఐ మూవీగా రికార్డు సాధించారు. పూజారి, నరసింహమూర్తి, నూతన్ అనే ముగ్గురు కుర్రాళ్ళు కలిసి ఈ అద్భుతం చేసి చూపించారు.**

# ప్రమాదమా.. ప్రభావమా..?





చైనాలో ఇదే తరహాలో పైరేట్ క్వీన్ అనే భారీ చిత్రం తీస్తే అందులో నిజంగా నటీనటులు ఉన్నారేమో అన్నంత గొప్పగా వచ్చింది అవుట్ పుట్. ఇవే కాదు అమెరికా లాంటి ఇతర దేశాల్లో ఏఐ మూవీస్ తీస్తున్న లిస్టు అంతకంతా పెరుగుతూ పోతోంది. ఇది ప్రమోదమా ప్రమాదమా అంటే రెండు కోణాల్లోనూ కనిపిస్తుంది. స్టార్ల రెమ్యునరేషన్లు, షూటింగ్ భారాలు, మార్కెటింగ్ కష్టాలు, ప్రమోషన్ల వ్యయం, ఓటిటి తలనెప్పులు ఇవన్నీ నిర్మాతలకు గుదిబండగా మారుతున్న నేపథ్యంలో సినిమా తీయడం పెద్ద సవాల్‌గా మారిపోయింది. కోట్ల రూపాయల బ్యాకప్ ఉంటే తప్ప ఇండస్ట్రీలో నిలదొక్కుకోలేని పరిస్థితి ఏర్పడింది.

ఇప్పుడీ ఏఐ ట్రెండ్ క్రమంగా ఇతర భాషలకూ పాకుతుంది. క్రమంగా ఆర్టిస్టులు నటించడం మానేసి ఏఐలో చూపించేయండని చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదు. దానికి రాయల్టీ రూపం రెమ్యునరేషన్ తీసుకుంటే సరిపోతుంది. ఒళ్ళు కదలకుండా సినిమాలు లాగించేయొచ్చు. అయితే ఇదంతా భవిష్యత్తులో కార్యరూపం దాల్చడానికి పది ఇరవై సంవత్సరాలు పట్టొచ్చు. అదే జరిగితే కొన్ని వేల కార్మికుల, సాంకేతిక నిపుణుల జీవనోపాధి రిస్కులో పడుతుంది. ఒక డబుల్ బెడ్ రూమ్ అపార్ట్ మెంట్ అద్దెకు తీసుకుని ఓ పది మంది పని చేస్తే చాలు కోటి రూపాయల్లో ఏఐ సినిమా తీయొచ్చు. దాని వల్ల కలిగే ప్రమాదమే ఎక్కువ.

### ఏం జరుగుతోంది

ప్రస్తుతానికి ఎలాంటి భయం లేదు కానీ రాబోయే పరిణామాలను తక్కువంచనా వేయలేం. ఇంటర్నెట్ లేని రోజుల్లో దూర దర్శనే మహాద్భుతంగా తోచేది. ఓటిటి విప్లవాన్ని ఎవరూ ఊహించలేదు. ఎస్టిడి బూతులు పోయి 4జి స్మార్ట్ ఫోన్లు వస్తాయని గెస్ చేసింది ఎవరు. బయటికి వెళ్లే అవసరం లేకుండా వంద ఇంచుల టీవీల రూపంలో హోమ్ థియేటర్ల రూపకల్పనను ఎవరు సృష్టించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలున్నాయి. కానీ ఏఐ కూడా ఫ్యూచర్ లో ఎలాంటి మార్పులు తీసుకురాబోతోందో ఇప్పుడే చెప్పడం కష్టం. కాకపోతే అందరూ దానికి సన్నద్ధంగా ఉండటం మాత్రం అవసరమే.

### ఎలాగైనా చూపిస్తారు

ఇటీవల బాలీవుడ్ సూపర్‌స్టార్లు మహిళలైతే ఇలా ఉంటారు మిడ్‌జర్నీ వంటి యాప్‌లను ఉపయోగిస్తూ ఇప్పటివరకూ మన ఊహకు సైతం అందని ఇమేజ్‌లను (%ూ× ్రాఅఎం%) జనరేట్ చేస్తున్నారు. పలు ఏఐ ఆధారిత ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా తాజాగా బాలీవుడ్ హీరోలను మహిళల్లా ఆవిష్కరించే ఫొటోలు ప్రస్తుతం నెట్టింట సందడి చేస్తున్నాయి. సాహిద్ అనే ఆర్టిస్ట్ ఈ ఫొటోలను ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. అమితాబ్ బచన్ నుంచి షారుక్ ఖాన్ వరకూ పలువురు బాలీవుడ్ స్టార్ హీరోలు మహిళలతే ఎలా ఉంటారో ఊహిస్తున్న ఇమేజ్‌లు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి.

### విడుదలైన ఏఐ సినిమా

ఏఐ సాయంతో రెండు వ్యక్తులు కలసి నిర్మించిన తొలి కన్నడ సినిమా 'లవ్ యూ' విడుదలైంది. కథ, నటీనటులు, పాటలు, గ్రాఫిక్స్ అంతా కృత్రిమ మేధతో రూపొందించడమే విశేషం.

### సినిమా ఇండస్ట్రీకి ఇది వరమా?.. శాపమా?

సినిమా అంటే 24 కళల సమాహారం. దర్శకుడు, నటీనటుల నుంచి లైట్ బాయ్ వరకు.. ఎడిటింగ్ నుంచి వీఎఫఎక్స్ వరకు వందలు, వేల మంది కలిసి పనిచేస్తే.. కొన్ని నెలల పాటు కష్టపడితేనేగానీ ఒక సినిమా పూర్తికాదు. కానీ ఇద్దరు వ్యక్తులు ఓ గదిలో కూర్చుని.. రెండు, మూడు కంప్యూటర్లు పెట్టుకుని.. పూర్తిస్థాయి సినిమాను సిద్ధం చేసేస్తే!! కథ, స్క్రిప్టు దగ్గరి నుంచి నటీనటులు, సంగీతం, పాటలు, గ్రాఫిక్స్ ఇలా మొత్తం '24 క్రాఫ్ట్స్' పని.. ఒక్కరే చేసేస్తే!! చేసేస్తే కాదు... 'కృత్రిమ మేధ (ఏఐ)' చేసి చూపిస్తోంది.. 'సినిమా' చూపిస్తోంది. కంప్యూటర్ ముందు కూర్చుని తగిన సూచనలు ఇస్తే చాలు.. మనకు కావాల్సినట్టుగా దృశ్యాలను రూపొందిస్తోంది. స్క్రిప్టు ప్రకారం.. సీన్లను, వాటికి తగినట్టుగా ఆడియోలను రూపొందించడం.. కలిపి.. ఎడిట్ చేసి.. సినిమాను సిద్ధం చేసేయడమే! ఇలా పూర్తిగా ఏఐతోనే తీసిన కన్నడ సినిమా 'లవ్ యూ' ఇటీవలే విడుదలైంది. అటు చైనాకు చెందిన 'పైరేట్ క్వీన్ – ఝెంగ్ యి సావో' కూడా తెరపైకి వచ్చింది. ఈ రెండు చిత్రాలు 'సినిమా' భవిష్యత్తును వెండితెరపై కళ్లకు కడుతున్నాయి.

### ఇద్దరు కూర్చుని తీసిన సినిమా 'లవ్ యూ'

కర్ణాటకలో ఇటీవలే విడుదలైన రొమాంటిక్, లవ్ సినిమా 'లవ్ యూ'.. బెంగళూరు శివార్లలోని సిద్దెహళ్లికి చెందిన పూజారి, రచయిత నరసింహమూర్తి, ఏఐ టెక్నీషియన్, గ్రాఫిక్ డిజైనర్ నూతన్.. కలిసి ఆరు నెలల్లో కృత్రిమ మేధ (ఏఐ) టూల్స్ సాయంతో ఈ సినిమా తీశారు. 15 మంది పాత్రధారుల (క్యారెక్టర్ల)తో 95 నిమిషాలు నిడివి ఉన్న ఈ సినిమాలో 12 పాట లు కూడా ఉన్నాయి. ఇందులోని పాత్రధా రులు, వా రి నటన, దృశ్యాలు, సంగీతం, పాటలు, మాటలు మొత్తం అంతా కృత్రిమ మేధతో సృష్టించినవే. ఈ సినిమా నిర్మాణం కోసం అయిన ఖర్చు కేవలం రూ.10 లక్షలేనని, అది కూడా కంప్యూటర్లు, సాఫ్ట్‌వేర్లు, ఏఐ సేవల సబ్‌స్క్రిప్షన్ల కోసం అయిన ఖర్చేనని సినిమా మేకర్లు చెప్పారు.. 30 రకాల ఏఐ టూల్స్ వినియోగించామని తెలిపారు. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ కూడా ఇచ్చింది. అయితే దీనికి తొలి ఏఐ సినిమాగా గుర్తింపు కోసం.. కేవలం ఒక థియేటర్‌లో విడుదల చేశారు.

### సినిమాల్లో ఏఐ.. సిత్రాలెన్నో..

చైనాకు చెందిన 'పైరేట్ క్వీన్ – ఝెంగ్ యి సావో' కూడా మొత్తంగా ఏఐతో నిర్మించిన చిత్రం. ఓ మహిళా సముద్రపు దొంగ (పైరేట్) నిజజీవిత కథతో.. మలేషియాకు చెందిన ఫ్యూచర్ స్టూడియోస్, సింగపూర్‌కు చెందిన ఫిజ్ డ్రాగన్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను సిద్ధం చేశాయి. స్క్రిప్టు రూపకల్పన నుంచి నటీనటులు, వారి గొంతు, సంగీతం అంతా ఏఐతోనే సృష్టించామని మేకర్లు గతంలోనే ప్రకటించారు. ఈ ఏడాది ఏప్రిల్ 24నే ఈ సినిమా ప్రీమియర్ షోను ప్రదర్శించారు. మాండరిన్ (చైనా), ఇంగ్లిష్ భాషల్లో ఈ ఏడాది జూన్ లేదా జూలైలో థియేటర్లలో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు.

ఇటలీకి చెందిన 'ది డైరీ ఆఫ్ సిసిఫస్ (2023)', స్విట్జర్లాండ్‌కు చెందిన 'ది లాస్ట్ స్క్రీన్ రైటర్ (2024)' సినిమాలకు కథ, స్క్రీన్ ప్లే మొత్తాన్ని ఏఐతోనే సిద్ధం చేశారు.

అమెరికాలో 'డ్రెడ్‌క్లబ్–వాంపైర్స్ వెర్డిక్ట్ (2024)' యానిమేటెడ్ సినిమాను చాలా వరకు ఏఐతోనే రూపొందించారు. దీనికి కేవలం రూ.40 వేలు మాత్రమే ఖర్చయినట్టు మేకర్లు ప్రకటించారు.

తమిళ సినిమా 'కంగువ'ను ఎనిమిది భాషల్లో విడుదల చేసేందుకు.. ఏఐ సాయంతో ఆయా భాషల్లో సూర్య గొంతుతోనే డబ్బింగ్‌ను సృష్టించారు.

### భవిష్యత్తులో మరింత మెరుగ్గా...

ఏఐతో సినిమా అచ్చంగా మామూలు సినిమాల్లా ఉండటం ప్రస్తుతానికి కష్టమే. ఏఐతో తీసిన 'లవ్ యూ' సినిమాగానీ, షార్ట్ వీడియోలుగానీ ఏవైనా పాత్రల ముఖకవళికలు, గొంతుకు తగినట్టుగా పెదాల కదలిక ఇంకా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందలేదు. దీనితో చాలా వరకు లాంగ్ షాట్ సీన్లు సృష్టించాల్సి ఉంటుంది. ఇక పాత్రల శారీరక కదలికలు, హావభావాలు, చుట్టూ ఉన్న పరిసరాలు... ఒకే సీన్‌లోనూ, వేర్వేరు సీన్లలో కూడా అసాధారణంగా కనిపిస్తుంటాయి. మారిపోతూ ఉంటాయు. లవ్ యూ, పైరేట్ క్వీన్–ఝెంగ్ యి సావో సినిమాల్లోనూ ఇదే కనిపించింది. కానీ సినిమాల చరిత్రలో ఇదో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని నిపుణులు చెబుతున్నారు. ఈ సినిమాల కోసం వాడిన ఏఐల కంటే మెరుగైనవి ఈ కొన్ని నెలల్లో అందుబాటులోకి వచ్చాయని.. మరింత స్పష్టమైన, మెరుగైన సినిమాలు తీయవచ్చని స్పష్టం చేస్తున్నారు.

### మరో 15 ఏళ్లే సమయం

సోషల్ మీడియా ఏఐ 'గ్రోక్' అంచనా వేసిన మేరకు మరో మూడేళ్లలో ఇరవై నిమిషాల్లోపు షార్ట్ ఫిల్మ్‌లు ఏఐతో అద్భుతంగా రూపొందుతాయి. మరో ఏడేళ్లలో సాధారణ స్థాయి సినిమాల రూపకల్పన కూడా వీలవుతుంది. అదే మరో 15 ఏళ్లలో హాలీవుడ్ స్థాయిలో అద్భుతమైన సినిమాలను ఏఐతోనే తెరకు ఎక్కించవచ్చు. అప్పటికల్లా హీరోలు, హీరోయిన్లు సహా చాలా మంది నటీనటులు, ఇతర సినీ విభాగాల వారిపై ఏఐ ప్రభావం గట్టిగానే పడవచ్చని పేర్కొంది.

### ఏఐ 'సినిమా'కు ఏం కావాలి?

జస్ట్ ఒకట్రెండు ఆధునిక కంప్యూటర్లు..
వీడియో, ఆడియో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్లు..
ఇచ్చిన సూచనలకు అనుగుణంగా దృశ్యాలను సిద్ధం చేసి ఇచ్చే 'జనరేటివ్ ఏఐ టూల్స్'ను సబ్‌స్క్రైబ్ చేసుకోవడానికి అవసరమైన సొమ్ము
గూగుల్ జనరేటివ్ ఏఐ టూల్ 'వియో 3' ఆధారిత 'ఫ్లో' టూల్, డైరెక్టర్ ఏఐ, సినిమాటోగ్రాఫర్ ఏఐ, స్టంట్స్ ఏఐ, రన్‌వే ఎమ్ఎల్, క్లింగ్ ఏఐ, మినిమాక్స్... ఇలా పదులకొద్దీ ఏఐ సినిమా టూల్స్ అందుబాటులో ఉన్నాయి.

### ఇండస్ట్రీకి నష్టమే?

ఏఐని వినియోగించడం ద్వారా సినిమాల్లో దృశ్యాలను మనోహరంగా తీర్చిదిద్దవచ్చు. నటీనటుల్లోని లోపాలను సవరించడంతోపాటు అద్భుతమైన గ్రాఫిక్స్‌ను సృష్టించవచ్చు. అవతార్ వంటి సినిమాలు అలా రూపొందించినవే.

3వ పేజీలో...

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



2వపేజీ తరువాయి...

అయితే అందులోని పాత్రలను 'మోషన్ క్యాప్చర్, సీజీఐ' వంటి సాంకేతికతలతో రూపొందించారు. మనుషులకే సెన్సర్లు, పరికరాలు అమర్చి.. హావాభావాలు, కదలికలను వారితో పలికించి.. ఆయా క్యారెక్టర్లకు అనుసంధానిస్తారు. కానీ పూర్తిగా ఏఐతో రూపొందించడం వేరు. నటీనటులు, మ్యూజిక్ డైరెక్టర్లు, రచయితలు, సింగర్లు, డబ్బింగ్ ఆర్టిస్టులు, ఆర్ట్ డైరెక్టర్లు, లైటింగ్ విభాగం, సినీ సర్వీసులు.. ఇలా ఎవరూ ఉండరు. కేవలం కంప్యూటర్లపైనే అంతా. అయితే ముఖ కవళికలు సరిగా లేని, హావాభావాలూ పలకని నటీనటులను ఎంతో కాలంగా భరిస్తున్నామని... ఏఐ యుగంలో అలాంటి వారి అవసరం లేకుండా అద్భుతమైన, అందమైన పాత్రలతో సినిమాలు తీయవచ్చని టెక్ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

**దిల్ రాజు సక్సెస్ అవుతాడా**

టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన దిల్ రాజు సినీ రంగంలో మరో వినూత్న ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నాడు. క్వాంటం ఏఐ గ్లోబల్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత మీడియా కంపెనీని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త వెంచర్ ద్వారా సినీ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో మే 4న కంపెనీ పేరు సహా పూర్తి వివరాలను వెల్లడించనున్నారు. ఈ ప్రకటనను దిల్ రాజు యొక్క శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధికారికంగా విడుదల చేసింది, ఈ సందర్భంగా ఓ వీడియోను కూడా షేర్ చేశారు. ఈ కొత్త కంపెనీ వినోద రంగానికి ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన ఏఐ సాధనాలను అభివృద్ధి చేసి అందించనుంది. దిల్ రాజు ఈ సహకారం గురించి మాట్లాడుతూ, సినిమా నిర్మాణంలో ఏఐ సాంకేతికత ద్వారా కొత్త అవకాశాలను సృష్టించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ ప్రకటన సినీ అభిమానులు, ఇండస్ట్రీ నిపుణులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.






**ఏఐను నడిపించేది మనుషులే : రానా**

సరికొత్త టెక్నాలజీ ద్వారా క్రియేటివిటీకి మెరుగులు అద్దడంలోనూ, టెక్నాలజీని ఉపయోగించి వెండితెరపై అద్భుతాలు సృష్టించడంలోనూ సినిమా ఇండస్ట్రీ ఎప్పుడూ ముందు ఉంటుంది. అయితే... కొత్తగా వచ్చిన ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ద్వారా సెలబ్రిటీలు అవసరం లేకుండా కొందరు తమ సృజనకు పదును పెడుతున్నారు. సోషల్ మీడియా ఓపెన్ చేసే ప్రధాని నుంచి ప్రతి సెలబ్రిటీ వరకు వాళ్ళు చేయనిది చేసినట్టు చూపిస్తున్నారు. మరి, ఆ ప్రభావం ఇండస్ట్రీ మీద ఉంటుందా? నటీనటులు అవసరం లేకుండా సినిమాలు చేయవచ్చా? సినిమాల్లో ఆర్టిస్టులను ఏఐ రీప్లేస్ చేస్తుందా? చాలా మందిలో ఉన్న సందేహాలు ఇవి. వీటికి రానా దగ్గుబాటి ముందు ఉంచింది ఏఐ!



దక్షిణాది ఐదు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ అభివృద్ధి గుర్తించి... దక్షిణ భారతదేశంలోని దార్శనిక ఆలోచనలు, దార్శనికతపై చర్చలో రానా దగ్గుబాటి మాట్లాడుతూ ఏఐను మనుషులే నడిపిస్తున్నారన్నారు. సినిమా రంగంలో మాత్రమే కాదని, ప్రతి ఒక్క రంగంపై ఏఐ ఇంపాక్ట్ చూపిస్తుందని రానా దగ్గుబాటి వ్యాఖ్యానించారు. లాయర్, బ్యాంకర్, డాక్టర్... ఇలా ప్రతి ఒక్కరి జీవితంలో ఏఐ ప్రభావం ఉంటుందన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ''మనకు ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన కొత్తల్లోనూ పలు సందేహాలు, విమర్శలు వినిపించాయి. 20 ఏళ్ళ క్రితం ఫోన్ కొనమని చెబితే... అది మంచి ఐడియా అని చాలామంది అనుకోలేదు. కొత్త టెక్నాలజీ, మార్పు వచ్చినప్పుడు... వాటిని అర్థం చేసుకోవడానికి కొంత సమయం పడుతుంది. ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీ కొత్త టెక్నాలజీ ఏది వచ్చినా సరే త్వరగా అందిపుచ్చుకుంటుంది. ఎంటర్టైన్మెంట్ క్రియేటివ్ ఇండస్ట్రీ! ఊహలకు రూపం ఇవ్వాలని అనుకుంటాం కాబట్టి క్రియేటివిటీని త్వరగా అర్థం చేసుకుంటాం" అని చెప్పారు.

''సినిమాల్లో ఆర్టిస్టులను, టెక్నీషియన్లను ఏఐ రీప్లేస్ చేస్తుందా? అంటే... ఏఐను నడిపిస్తున్నది మనుషులే! దానిని అర్థం చేసుకుని మనమే ప్రపంచం ముందుకు తీసుకు వెళుతున్నాం. అంతే కానీ, ఏఐ మనల్ని ముందుకు నడిపించడం లేదు" అని రానా చెప్పారు. సినిమాల్లో మనుషులను ఏఐ రీప్లేస్ చేయలేదని ఆయన స్పష్టంగా చెప్పారు.





**వందేళ్ళ సినిమాలో ఎన్నో మార్పులు వచ్చాయ్!**

వందేళ్ళ చరిత్ర కల భారతీయ సినిమా ఇండస్ట్రీలో... ప్రారంభం నుంచి ఇప్పటికి ఎన్నో మార్పులు వచ్చాయని రానా చెప్పారు. ఆయన మాట్లాడుతూ ''వందేళ్ళ క్రితం ఇండియాలో సినిమా మొదలైనప్పుడు ఫిల్మ్ ద్వారా షూటింగ్ చేసేవారు. ప్రొజెక్టర్లు ఉపయోగించి తెరపై ప్రదర్శించేవారు. ఇప్పుడు డిజిటల్ టెక్నాలజీలో షూటింగ్ చేస్తున్నారు. థియేటర్లలో కూడా డిజిటల్ పద్ధతుల్లో ప్రదర్శిస్తున్నారు. సాంకేతికంగా మార్పులు వచ్చాయి. కానీ, సినిమా మారలేదు" అని చెప్పారు. తాను విజువల్స్ ఎఫెక్ట్స్ కంపెనీ ప్రారంభించిన సమయానికి, ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయని ఆయన తెలిపారు. అప్పుడు ఉపయోగించిన వస్తువులను ఇప్పుడు తమ విశాఖ రామానాయుడు స్టూడియోలోని మ్యూజియంలో ఉంచామని చెప్పారు. తాను ఆ స్టూడియోలో అలా మిగిలిపోకుండా ఉన్నందుకు సంతోషంగా ఉందంటూ చమత్కరించారు.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం అక్టోబర్ 10 2025





# ఓటీటీలోకి ఏకంగా 38 సినిమాలు- 18 చాలా స్పెషల్

ఓటీటీలోకి ఈ వారం ఏకంగా 38 సినిమాలు స్ట్రీమింగ్‌కు రానున్నాయి. వాటిలో చూసేందుకు చాలా స్పెషల్‌గా కేవలం 18 సినిమాలు మాత్రమే ఉంటే.. అందులోనూ తెలుగు భాషలో ఇంట్రెస్టింగ్‌గా 6 మాత్రమే ఓటీటీ రిలీజ్ అవనున్నాయి. హారర్, క్రైమ్, కామెడీ, రొమాంటిక్ వంటి జోనర్లలో ఓటీటీ స్ట్రీమింగ్ అయ్యే ఆ సినిమాలేంటో చూద్దాం.

జియో హాట్‌స్టార్ ఓటీటీ

మిరాయ్ (తెలుగు మైథలాజికల్ ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ సినిమా)- అక్టోబర్ 10

సెర్చ్: ది నైనా మర్డర్ కేస్ (హిందీ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- అక్టోబర్ 10

9-1-1 సీజన్ 9 (ఇంగ్లీష్ యాక్షన్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- అక్టోబర్ 10

గ్రేస్ అనాటమీ ఎస్22 (ఇంగ్లీష్ మెడికల్ రొమాంటిక్ డ్రామా వెబ్ సిరీస్)- అక్టోబర్ 10

నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ

హొర్టన్ (ఇంగ్లీష్ యానిమేటెడ్ అడ్వెంచర్ వెబ్ సిరీస్ సిరీస్)- అక్టోబర్ 06
మ్యాట్ మక్కస్కర్: ఏ హంబుల్ ఆఫరింగ్ (ఇంగ్లీష్ కామెడీ మూవీ)- అక్టోబర్ 07
ట్రూ హాంటింగ్ (ఇంగ్లీష్ పారానార్మల్ హారర్ డాక్యుమెంటరీ సిరీస్)- అక్టోబర్ 07
వీ హ్యావ్ ఆల్వేస్ లివ్‌డ్ ఇన్ ది క్యాస్టిల్ (ఇంగ్లీష్ హారర్ మిస్టరీ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా)- అక్టోబర్ 07
కారమెలో (ఇంగ్లీష్ డ్రామా కామెడీ సినిమా)- అక్టోబర్ 08
ఈజ్ ఇట్ కేక్? హాలోవీన్ (ఇంగ్లీష్ రియాలిటీ ఫుడ్ కాంపిటీషన్ సిరీస్)- అక్టోబర్ 08
నెరో ది అసాసిన్ (ఇంగ్లీష్ యాక్షన్ అడ్వెంచర్ డ్రామా వెబ్ సిరీస్)- అక్టోబర్ 08
బూట్స్ (ఇంగ్లీష్ డ్రామెడీ ఎల్‌జీబీటీక్యూ డ్రామా వెబ్ సిరీస్)- అక్టోబర్ 08
వార్ 2 (తెలుగు డబ్బింగ్ హిందీ స్పై యాక్షన్ థ్రిల్లర్ సినిమా)- అక్టోబర్ 09
రీసరెక్టెడ్ (మాండరిన్ రివేంజ్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- అక్టోబర్ 09
ఉమెన్ ఇన్ కాబిన్ 10 (ఇంగ్లీష్ హారర్ మిస్టరీ సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రం)- అక్టోబర్ 09
విక్టోరియా బెక్‌హమ్ (ఇంగ్లీష్ బయోగ్రాఫికల్ డాక్యుమెంటరీ వెబ్ సిరీస్)- అక్టోబర్ 09
మేజ్ రన్నర్ (ఇంగ్లీష్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ అడ్వెంచర్ మిస్టరీ థ్రిల్లర్ సినిమా)- అక్టోబర్ 09
కురుక్షేత్ర: ది గ్రేట్ వార్ ఆఫ్ మహాభారత (తెలుగు డబ్బింగ్ హిందీ యానిమేటెడ్ మైథలాజికల్ డ్రామా వెబ్ సిరీస్)- అక్టోబర్ 10
స్విమ్ టూ మీ (స్పానిష్ రొమాంటిక్ డ్రామా మూవీ)- అక్టోబర్ 10
మై ఫాదర్, ది బీటీకే కిల్లర్ (ఇంగ్లీష్ ట్రూ క్రైమ్ డాక్యుమెంటరీ చిత్రం)- అక్టోబర్ 10
ఓల్డ్ మనీ (ఇంగ్లీష్ రొమాంటిక్ థ్రిల్లర్ డ్రామా వెబ్ సిరీస్)- అక్టోబర్ 10

టైఫూన్ ఫ్యామిలీ (కొరియన్ బిజినెస్ డ్రామా వెబ్ సిరీస్)- అక్టోబర్ 11

డబ్ల్యూడబ్ల్యూఈ క్రౌన్ జువెల్: 2025 (ఇంగ్లీష్ రెజ్లింగ్ కాంపిటీషన్ షో)- అక్టోబర్ 11
అమెజాన్ ప్రైమ్ ఓటీటీ

మెయింటైనెన్స్ రిక్వైర్డ్ (తెలుగు డబ్బింగ్ ఇంగ్లీష్ రొమాంటిక్ కామెడీ చిత్రం)- అక్టోబర్ 08

సాక్వన్ (ఇంగ్లీష్ స్పోర్ట్స్ డాక్యుమెంటరీ చిత్రం)-అక్టోబర్ 09

జాన్ క్యాండీ: ఐ లైక్ మీ (ఇంగ్లీష్ డాక్యుమెంటరీ సినిమా)- అక్టోబర్ 10
సన్ నెక్ట్స్ ఓటీటీ

త్రిబాణధారి బార్బరిక్ (తెలుగు సైకలాజికల్ ఫాంటసీ థ్రిల్లర్ మూవీ)- అక్టోబర్ 10

రాంబో (తమిళ స్పోర్ట్స్ డ్రామా యాక్షన్ సినిమా)- అక్టోబర్ 10

మెహ్‌ఫిల్ (మలయాళం మ్యూజికల్ డ్రామా చిత్రం)- అక్టోబర్ 10
జీ5 ఓటీటీ

ఏ మ్యాచ్/స్థల్ (మరాఠీ రూరల్ డ్రామా సినిమా)- అక్టోబర్ 10

వెదువన్ (తమిళ సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ యాక్షన్ డ్రామా వెబ్ సిరీస్)- అ?క్టోబర్ 10
చౌపల్ ఓటీటీ

డ్రామే ఆలే (పంజాబీ కామెడీ ఫిల్మ్)- అక్టోబర్ 09

సోచ్ తోహ్ పరే (పంజాబీ రొమాంటిక్ డ్రామా సినిమా)- అక్టోబర్ 09

మేఘాలు చెప్పిన ప్రేమకథ (తెలుగు రొమాంటిక్ మ్యూజికల్ డ్రామా సినిమా)- ఈటీవీ విన్ ఓటీటీ- అక్టోబర్ 09

పీడబ్ల్యూడీ- ప్రపోజల్ వెడ్డింగ్ డివోర్స్ (మలయాళ కామెడీ చిత్రం)- సైనా ప్లే ఓటీటీ- అక్టోబర్ 09
లీగల్లీ వీర్ (తెలుగు లీగల్ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ)- లయన్స్ గేట్ ప్లే ఓటీటీ- అక్టోబర్ 10
ది లాస్ట్ ఫ్రంటియర్ (ఇంగ్లీష్ థ్రిల్లర్ డ్రామా వెబ్ సిరీస్)- ఆపిల్ ప్లస్ టీవీ ఓటీటీ- అక్టోబర్ 10
జమ్నాపార్ సీజన్ 2 (హిందీ సోషల్ సెటైరికల్ కామెడీ డ్రామా వెబ్ సిరీస్)- ఎమ్ఎక్స్ ప్లేయర్ ఓటీటీ- అక్టోబర్ 10

## ఓటీటీలోకి 35 సినిమాలు

ఇలా ఈ వారం (అక్టోబర్ 06 నుంచి 12 వరకు) ఏకంగా 38 సినిమాలు ఓటీటీ స్ట్రీమింగ్ కానున్నాయి. వాటిలో, మిరాయ్, వార్ 2, త్రిబాణధారి బార్బరిక్, లీగల్లీ వీర్, సెర్చ్, 9-1-1 సీజన్ 9, నెరో ది అసాసిన్, వీ హ్యావ్ ఆల్వేస్ లివ్‌డ్ ఇన్ ది క్యాస్టిల్, ది రీసరెక్టెడ్, ది ఉమెన్ ఇన్ క్యాబిన్ 10, కురుక్షేత్ర, ది మేజ్ రన్నర్ చాలా స్పెషల్‌గా ఉన్నాయి.

స్పెషల్ అండ్ ఇంట్రెస్టింగ్
వీటితోపాటు మేఘాలు చెప్పిన ప్రేమకథ, రాంబో, ఏ మ్యాచ్, వెదువన్, టైఫూన్ ఫ్యామిలీ, మెహ్‌ఫిల్‌తో కలిపి చూసేందుకు చాలా స్పెషల్‌గా 18 సినిమాలు మాత్రమే ఉన్నాయి. ఇందులో కూడా తెలుగు భాషలో ఇంట్రెస్టింగ్‌గా 6 సినిమాలు మాత్రమే ఓటీటీ రిలీజ్ కానున్నాయి.

ఈ వారం (అక్టోబర్ సెకండ్ వీక్) ఓటీటీలోకి రెండు కొత్త సినిమాలు దర్శనం ఇవ్వనున్నాయి. సెప్టెంబర్?లో థియేటర్లలో రిలీజైన ఈ రెండు బ్లాక్‌బస్టర్ సినిమాలు ఆడియన్స్ ముందుకొచ్చి అలరించాయి. ఈ క్రమంలో బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ సైతం రాబట్టాయి. అయితే, ఈ రెండు తెలుగు సినిమాలు దేనికదే విభిన్న జోనర్లో రావడం, ఇపుడు ఓటీటీ ఆడియన్స్?కి స్పెషల్?గా ఉండనుంది. అందులో ఒకరి హారర్ మిస్టరీ థ్రిల్లర్ కాగా, మరొకటి మైథికల్ యాక్షన్ అడ్వెంచర్.

మిరాయ్:
తేజ సజ్జా హీరోగా, కార్తీక్ గట్టమనేని దర్శకత్వంలో రూపొందిన సూపర్ హిట్ తెలుగు థ్రిల్లర్ మిరాయ్. ఈ సినిమా కోసం ఓటీటీ ఆడియన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అక్టోబర్ 10, 2025 నుండి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. హిందీ మినహా అన్ని ప్రధాన భారతీయ భాషలలో అందుబాటులో ఉండనుంది. గత వారమే ఈ విషయాన్ని హాట్‌స్టార్ అనౌన్స్ చేసింది.
హీరో తేజ సజ్జాకి మిరాయ్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చింది. హనుమాన్ తర్వాత మిరాయ్?తో మరోసారి వందకోట్ల క్లబ్?లో చేరేలా చేసింది. ఈ మూవీ వరల్డ్ వైడ్?గా బాక్సాఫీస్ దగ్గర ఏకంగా రూ.141 కోట్లకుపైగా వసూలు చేసింది. అయితే, సెప్టెంబర్ 12న రిలీజైన ఈ సూపర్ హిట్ మూవీ, నెలరోజుల లోపే ఓటీటీలోకి వస్తుండటం విశేషం.

'కిష్కింధపురి':
బెల్లకొండ సాయి శ్రీనివాస్, అనుపమ జంటగా నటించిన హారర్ మిస్టరీ మూవీ 'కిష్కింధపురి'. కౌశిక్ దర్శకత్వంలో సాహు గారపాటి నిర్మించిన చిత్రం సెప్టెంబర్ 12న విడుదలై పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ఈ క్రమంలో మూవీ ఓటీటీ కోసం ఆడియన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సమయంలోనే శుక్రవారం (అక్టోబర్ 10న) జీ5 ఓటీటీలోకి అడుగుపెడుతోందని టాక్ వినిపిస్తుంది. అలాగే, దీపావళి కానుకగా (అక్టోబర్ 17) నుంచి అని కూడా మరో టాక్ ఉంది. ఈ విషయంలో మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీ కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి కలెక్షన్స్ రాబట్టింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.30 కోట్ల వరకూ గ్రాస్ వసూళ్లు సాధించినట్లు టాక్.

'త్రిబాణధారి బార్బరిక్':
రీసెంట్ తెలుగు మిస్టరీ థ్రిల్లర్ 'త్రిబాణధారి బార్బరిక్'. సత్య రాజ్, వశిష్ట ఎన్ సింహా, ఉదయ భాను లీడ్ రోల్స్‌లో నటించారు. మోహన్ శ్రీవత్స తెరకెక్కించారు. దర్శకుడు మారుతి సమర్పణలో విజయ్ పాల్ రెడ్డి అడిదల నిర్మించారు. ఆగస్ట్ 29న రిలీజైన ఈ మూవీ ఓటీటీలో అడుగుపెట్టనుంది. అక్టోబర్ 10 నుంచి సన్ %చీఞ%లో తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. అయితే, ఈ మూవీ కథ, కథనాలు బాగున్నప్పటికీ, వసూళ్ల విషయంలో వెనకబడిపోయింది. ఈ క్రమంలోనే డైరెక్టర్ మోహన్ శ్రీవత్స చెప్పుతో కొట్టుకుని వీడియో రిలీజ్ చేసి కన్నీళ్లు పెట్టుకున్నారు.

ఓ తెలుగు థ్రిల్లర్ సిరీస్ డిజిటల్‌గా అందుబాటులోకి వచ్చేందుకు సిద్ధమైపోయింది. ఈ మేరకు అధికారిక ప్రకటనతో పాటు పోస్టర్ రిలీజ్ చేశారు. ఇంతకీ ఏంటా సిరీస్? ఎందులోకి రానుంది?
రాజీవ్ కనకాల, ఉదయభాను ప్రధాన పాత్రల్లో నటించిన తెలుగు సిరీస్ 'డాటరాఫ్ ప్రసాద్ రావు కనబడుటలేదు'. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ స్టోరీతో దీన్ని తీశారు. ఇది ఇప్పుడు నేరుగా జీ5 ఓటీటీలో ఈ నెల 31వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. రెక్కీ, విరాటపాలెం తదితర సిరీసులు తీసిన సౌతిండియన్ స్క్రీన్స్ దీన్ని నిర్మించింది. పోలూరు కృష్ణ దర్శకుడు. రాజీవ్ కనకాల తండ్రిగా చేయనుండగా.. అతడి కూతురు స్వాతిగా వాసంతిక నటించింది. ఉదయభాను పోలీస్ పాత్రలో కనిపించనుంది. ఈ ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్‌లో తండ్రైన రాజీవ్ కనకాల.. కనిపించకుండా పోయిన తన కూతురు స్వాతి కోసం వెతుకుతుంటాడు. తండ్రికి ఏం చేయాలో తెలియక అన్వేషిస్తుంటాడు. ఈ క్రమంలో నిజానికి దగ్గరయ్యే కొద్దీ తనకు తెలిసే రహస్యాలు, మోసాలు వెనుక దాగిన ఊహించని నిజాలు ఏంటి? ప్రేమ, కోల్పోయినప్పుడు ఉండే వెలితి, మోసం మధ్య ఉండే సన్నని సరిహద్దులు కనిపించకుండా పోతాయి. బాధ, భావోద్వేగం కలగలిసిన ఈ ప్రయాణమే అసలు స్టోరీ.

సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం అక్టోబర్ 10 2025





బిగ్‌బాస్ తెలుగు సీజన్ 9 హోరా హోరీగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే నాలుగో వారం ఎండింగ్ కు చేరుకుంది. మొత్తం నెల రోజుల ఆటలో ముగ్గురు కంటెస్టెంట్స్ బయటకు వెళ్లిపోగా ఈ ఆదివారం (అక్టోబర్ 05) మరొకరు ఎలిమినేట్ కానున్నారు. మరోవైపు గత సీజన్లలో మాదిరిగానే ఈసారి కూడా వైల్డ్ కార్డ్ ఎంట్రీలు ఉండనున్నాయి. ఇప్పటికే కామనర్స్ విభాగం నుంచి దివ్య నిఖిత హౌస్‌లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరో ఐదుగురు కంటెస్టెంట్స్ వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నారుని తెలుస్తోంది. వారి పేర్లు కూడా సోషల్‌మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. దివ్వెల మాధురి, అలేఖ్య చిట్టి పికిల్స్ ఫేమ్ రమ్య, సుహాసిని, కావ్య, అమర్ దీప్, ప్రభాస్ శీను, యూట్యూబర్ అఖిల్ రాజ్ లు హౌస్ లోకి అడుగు




పెట్టనున్నారని తెలుస్తోంది. వీరితో పాటు ఒక అందాల తార పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమె మరెవరో కాదు కొన్ని రోజుల క్రితం టాలీవుడ్ దర్శకులపై క్యాస్టింగ్ కౌచ్ ఆరోపణలు చేసిన ప్రముఖ మోడల్, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ మౌనీషా చౌదరి. ప్రస్తుతం అమెరికాలో ఉంటోన్న ఆమె బిగ్ బాస్ హౌస్ లోకి రావడం ఖాయమని ప్రచారం జరుగుతోంది. 2016లో 'మిస్ ఆసియా ఉతా'గా కిరీటం గెలుచుకుంది మౌనీషా చౌదరి. స్నో అక్కగా గుర్తింపు తెచ్చుకున్న ఆమెకు సోషల్ మీడియాలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. కొద్దిరోజుల క్రితం అమెరికా వెళ్లిన మంచు విష్ణుతో కలిసి 'కన్నప్ప' ప్రమోషన్స్ లోనూ పాల్గొంది అందాల తార. అయితే ఆ మధ్యన ఓ టాలీవుడ్ బడా దర్శకుడిపై సంచలన ఆరోపణలు చేసింది మౌనీష. సినిమా అవకాశం ఇస్తానని చెప్పి తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ వాపోయింది. సదరు డైరెక్టర్ తన థైస్ సైజ్ గురించి అడిగాడని, ఆ సమయంలో ఆ ఆఫర్‌ను తిరస్కరించినప్పటికీ, ఆ డైరెక్టర్ ఇప్పుడు పెద్ద స్టార్స్‌తో పెద్ద సినిమాలు తీస్తున్నాడని పేర్కొంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. కాస్టింగ్ కౌచ్ గురించి మరోసారి చర్చను రేకెత్తించాయి. అయితే ఆ టాలీవుడ్ డైరెక్టర్ ఎవరో మాత్రం చెప్పలేదు మౌనీష. బిగ్‌బాస్ హౌస్‌లోకి వైల్డ్ కార్డ్స్ ఎంట్రీకి రంగం సిద్ధమైంది. ఇప్పటికే వైల్డ్ కార్డ్ ఎంట్రీల సెలక్షన్, అగ్రిమెంట్లు కూడా పూర్తయినట్లు సమాచారం. అయితే తాజాగా ఈ విషయాన్ని అఫీషియల్‌గా హౌస్‌లో ప్రకటించాడు బిగ్‌బాస్. వైల్డ్ స్ట్రామ్‌కి సిద్ధంగా ఉండండి.. వాళ్లని ఆపేందుకు మీకు ఒక అవకాశం ఇస్తున్నా అంటూ కొన్ని టాస్కులు పెట్టాడు బిగ్‌బాస్. మరి ఈ టాస్కులు ఎలా జరిగాయి.. ఎవరెవరిని టీమ్‌గా చేశారు అనే విషయాలు చూద్దాం. తాజాగా వదిలిన ప్రోమోపై ఓ లుక్కేద్దాం. బిగ్‌బాస్ సీజన్-9లో మరో కీలక ఘట్టానికి అంతా సిద్ధమైంది. అక్టోబర్ 11న శనివారం బిగ్‌బాస్ 2.0 అంటూ వైల్డ్ కార్డ్ ఎంట్రీలు హౌస్‌లోకి రాబోతున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన బ్యాకెండ్ వర్క్ అంతా పూర్తయింది. అలానే వైల్డ్‌కార్డ్స్‌గా రాబోతున్న కొంతమంది పేర్లు కూడా బయటికొచ్చాయి. అయితే వైల్డ్‌కార్డ్స్ విషయాన్ని స్వయంగా బిగ్‌బాస్ ఈరోజు హౌస్‌లో అనౌన్స్ చేశాడు. ఇందుకు సంబంధించిన ప్రోమోపై ఓ లుక్కేద్దాం. రణరంగం మీ ఊహలకి అందని ప్రదేశం.. ఈ వారం డేంజర్‌లో ఉన్నవారికి పెద్ద ప్రమాదం పొంచి ఉంది.. వచ్చే ఫైర్ స్టార్మ్ డేంజర్‌లో ఉన్నవారిని కుదిపేస్తుంది.. ఆ ఫైర్ స్టార్మ్ ఏంటో మీకు తెలుసా.. వైల్డ్ కార్డ్స్ ఈ ఇంట్లోకి అడుగుపెట్టబోతున్నారు.. ఈ తుపాను నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవటానికి ఒకే ఒక్క ఛాన్స్.. అంటూ బిగ్‌బాస్ గట్టిగానే హైప్ ఇచ్చాడు.

ఇక వైల్డ్ కార్డ్స్ అనగానే హౌస్‌మేట్స్ ముఖాల్లో అయోమయం, టెన్షన్ స్పష్టంగా కనిపించాయి. ఇక వీలైనంత వైల్డ్ కార్డ్స్‌ని ఆపే ఛాన్స్ బిగ్‌బాస్ వీళ్లకి ఇవ్వబోతున్నాడు. ఇందుకోసం సభ్యులందరినీ జంటలుగా డివైడ్ చేసి వాళ్లకి టాస్కులు పెడతాడన్నమాట. ఇందులో వీలైనన్నీ టాస్కులు గెలిచి ఎక్కువ పాయింట్లు సంపాదించాలి. వాటితో వైల్డ్ కార్డ్స్‌లో ఎంతోకొంతమందిని ఆపే అవకాశం వస్తుంది. మరి బిగ్‌బాస్ డివైడ్ చేసిన జంటల ఇలా ఉన్నాయి.

భరణి-దివ్య
కళ్యాణ్-తనూజ
రీతూ చౌదరి-డీమాన్
సుమన్ శెట్టి-శ్రీజ
సంజన-ఫ్లోరా

భరణి టీమ్ గెలుపు

కెప్టెన్ రాముని, ఇమ్యూనిటీ పొందిన ఇమ్మూని మాత్రం ఈ టాస్కుల్లో భాగం చేయలేదు. ఎందుకంటే వీళ్లిద్దరూ నామినేషన్స్‌లో లేరు. కనుక ఇమ్మూని ఒక టాస్కుకి సంచాలక్‌గా పెట్టాడు. ప్రోమోలో చూపించిన ఇసుక టాస్క్‌లో జంటలన్నీ పోటీపడ్డాయి. ఏ జంట అయితే తమ సీసాని చివరివరకూ ప్లాట్‌ఫామ్‌కి టచ్ కాకుండా చూసుకుంటారో ఆ జంట ఈ టాస్కు విజేతలు అవుతారు.. అని బిగ్‌బాస్ చెప్పాడు.

ముందుగా సుమన్, సంజన ఈ టాస్కు నుంచి ఔట్ అయ్యారు. ఆ తర్వాత ఇమ్మూ సంచాలక్‌గా కొన్ని సలహాలు ఇచ్చాడు. బాడీ ఇలా బెండ్ చేయొద్దు.. అంటూ కళ్యాణ్‌కి చెబితే చూడన్నా ఒకసారి నన్ను.. అంటూ కళ్యాణ్ అన్నాడు. అన్నా వెయిట్ ఉందన్నా దాని బట్టి వెళ్లిపోతుంది ఆటోమేటిక్‌గా అంటూ శ్రీజ కళ్యాణ్‌కి సపోర్ట్‌గా మాట్లాడింది. మినిమం అలా లేకపోతే కష్టం అన్నా.. అని కళ్యాణ్ అన్నాడు.

ఇంతలో అన్నా భరణి అన్న అలాగే ఉన్నాడన్నా.. అంటూ శ్రీజ-కళ్యాణ్ కంప్లెయింట్ చేశారు. భరణి సార్‌ని కూడా చూడు ఒకసారి.. అని కళ్యాణ్ అంటుంటే ఇమ్మానుయేల్ దారుణం అంటూ కళ్యాణ్ వైపు చూపించాడు భరణి. దీంతో కళ్యాణ్ ఔట్ అంటూ ఇమ్మూ చెప్పేశాడు. దీంతో చివరికి ఈ టాస్కులో భరణి-డీమాన్ మిగిలారు.

సౌత్ ఇండస్ట్రీలో ఇప్పుడిప్పుడే నటిగా గుర్తింపు తెచ్చుకుంటున్న ప్రగ్య నగారా కొన్ని చిత్రాల్లో నటించింది. అనుకున్న స్థాయిలో సినిమాలు హిట్ అవ్వలేదు. అవకాశాలు కూడా అంతంతమాత్రంగాగానే ఉన్నాయి. దీంతో ఈ భామ తన లేటెస్ట్ ఫొటోలను ఇన్‌స్టాలోపెట్టి సోషల్ మీడియాను హీటెక్కిస్తుంది. కుర్రాళ్లకు చాలా కనులవిందు చేస్తుంది.పిస్తా గ్రీన్ కలర్‌లో నాభి అందాలను ప్రదరిస్తూ లూజ్ హెయిర్‌తో తాను నిలుచున్న స్టైల్‌ని బట్టి హీరోయిన్ ఫుల్ క్రేజీ లుక్స్‌తో ఆకట్టుకుంటుంది.

ఇకపోతే ఈ భామ టెక్నాలజీతో కాస్త ఇబ్బందులను ఎదుర్కొన్న సందర్భంగా ఈమె దాని గురించి సోషల్ మీడియాలో స్పందించింది. మనకు టెక్నాలజీ అనేది సాయం చేయాలి.. కానీ మన జీవితాలను నాశనం చేయకూడదు. దుర్మార్గమైన ఆలోచన ఉన్న వ్యక్తులు ఏఐ సాయంతో ఓ చెత్త వీడియో సృష్టించి.. దాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. వరుసగా వస్తున్న ఆలోచనల నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నాను. ఇలాంటి కష్టమైన సమయాల్లో నాకు అండగా నిలిచిన వారికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. నాలాగా మరో అమ్మాయికి జరగకూడదని ప్రార్థిస్తున్నాను. మీరందరూ క్షేమంగా ఉండాలని నేను ఆశిస్తున్నాను" అంటూ ట్వీట్ చేసింది. హర్యానాకు చెందిన ప్రగ్యా నగారా దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో నటిగా గుర్తింపు పొందింది. 2022లో విడుదలైన తమిళ చిత్రం 'వరలారు ముఖ్యమ్'తో నటించడం ప్రారంభించిన ప్రగ్యా నగారా తమిళంలో 'ఎన్4', మలయాళ చిత్రం 'నదికళిల్ సుందరి యమునా', తెలుగులో 'లగ్గం' చిత్రాల్లో నటించింది. తమిళం, తెలుగు, మలయాళం భాషల్లో నటిస్తున్న యువ నటి ప్రగ్యా నగారా గత 2 రోజులుగా ట్విట్టర్‌తో పాటు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. దానికి కారణం ఆమె ప్రైవేట్ వీడియో లీక్ అవ్వడం. దీంతో చాలా మంది నెటిజన్లు ఆ వీడియోని చూసేందుకు ఆసక్తి చూపి హ్యాష్‌ట్యాగ్‌ని ట్రెండ్ చేశారు. తనలాంటి వారు అసభ్యకర డీప్‌ఫేక్ వీడియోల బారిన పడకూడదని, సైబర్ పోలీసులు ఈ దుశ్చర్యకు స్వస్తి పలకాలని ఆమె డిమాండ్ చేశారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం అక్టోబర్ 10 2025





# బర్త్‌డే స్పెషల్

నిర్మాత మరియు ఫిలిం డిస్ట్రిబ్యూటర్, సంతోషం మ్యాగజైన్ అధినేత సురేష్ కొండేటి పుట్టినరోజు అక్టోబర్ 6న జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్పెషల్ స్టోరీ... సంకల్పబలం ఉంటే మనిషి సంతోషంతో సంబరాలు జరుపుకోవచ్చు.. అంబరాన్ని కూడా అవలీలగా అందుకోవచ్చు. సంతోషం మ్యాగజైన్ అధినేత సురేష్ కొండేటి విషయంలో ఇది అక్షర సత్యం అనడంలో అతిశయోక్తి ఎంతమాత్రమూ కాదు. అతను నిత్య శ్రామికుడు, అవిశ్రాంత యోధుడు. అతని అమ్ముల పొదిలో ప్రశ్నల అస్త్రాలు ఎన్నో. కలం బలంతో కదం తొక్కడమే కాదు, కలలు సాకారం చేసుకోవడంలోనూ అనితరసాధ్యుడు.

పాత్రికేయుడుగా కెరియర్ ప్రారంభించిన సురేష్ కొండేటి.. రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 85 కు పైగా చిత్రాలను పంపిణీ చేసి 'ప్రేమిస్తే' చిత్రం ద్వారా నిర్మాతగా మారారు. ఆ తర్వాత జర్నీ, షాపింగ్ మాల్, పిజ్జా, డాక్టర్ సలీం, నాన్న, రేణిగుంట ఇలా ఎన్నో అద్భుతమైన డబ్బింగ్ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించారు. ఆ తర్వాత శంభో శంకర స్ట్రెయిట్ చిత్రం ద్వారా నిర్మాతగా భాగస్వామ్యంగా ఉన్న సురేష్ కొండేటి ఆ తర్వాత కూడా మరికొన్ని డబ్బింగ్ చిత్రాలను అందించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పేరు వినగానే మనకు గుండె ఝల్లుమంటుంది. ఎందుకంటే సినిమా రంగంలో అతిరథమహారథులంతా ఆ ఊరివారే. సురేష్ దీ ఆ ఊరే. అందుకేనేమో సినిమా రంగం అతన్ని ఇక్కడికి లాక్కొచ్చి పడేసింది. జున్నూరు హైస్కూల్ లో చదువుతున్న సమయంలోనే అతనిలో సినిమా అనే భీజం పడింది. తరగతి గది కన్నా ఆ ఊరి గ్రంథాలయమే అతని అడ్డా. 'సితార, జ్యోతిచిత్ర' లాంటి సినిమా పత్రికలు చదివితే ఇంకేముంది సినిమా కలలే. సితారలో గుడిపూడి శ్రీహరి గారి చిత్ర సమీక్షలు సురేష్ కొండేటిని హైదరాబాద్‌కు చేర్చాయి. హైస్కూల్ విద్య తర్వాత పాలకొల్లులోని ఛాంబర్ కాలేజీలో ఇంటర్ చదువుతూ హైదరాబాద్‌కు వచ్చేశారు. వెళ్లగానే ఎవరూ రెడ్ కార్పెట్ తో స్వాగతం పలకరు. అందుకే తెలివిగా కృష్ణాపత్రికలో అడ్వర్టైజింగ్ విభాగంలో చేరారు. మనసంతా సినిమానే.. అందుకే ఫిల్మ్ రిపోర్టర్‌గా కొత్త జీవితం. సినీ ప్రముఖులను సురేష్ కొండేటి క్రమం తప్పకుండా ఇంటర్వ్యూలు చేయడం, సినిమా వార్తలను శరవేగంగా సేకరించడం గమనించిన సంపాదకులు పిరాట్ల వెంకటేశ్వర్లు ఆ పత్రికలో 'కృష్ణ చిత్ర' అనే ఫిల్మ్ కాలమ్ ప్రారంభించారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం అక్టోబర్ 10 2025


సోషల్ మీడియాను షేక్ చేయడంలో నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడుతున్నారు నేటితరం యంగ్ హీరోయిన్లు. తమ అందాల ఆరబోతతో ఆన్ లైన్ మాధ్యమాలను హీటెక్కిస్తున్నారు. అదేబాటలో వెళు తోంది టాలీవుడ్ క్రేజీ హీరోయిన్, ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్. ఎంతో అందంగా రెడీ అయి లేలేత ప్రాయాన్ని కెమెరాలో బంధించి ఆ ఫోటోలను తన ఇన్స్టా ఖాతాలో షేర్ చేస్తూ నిత్యం ట్రెండ్ అవుతూ ఉంటుంది నిధి అగర్వాల్. ఈ క్రమంలోనే తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని పిక్స్ చూసి కుర్రాళ్ళ మతిపోతోంది. సినిమా ఛాన్సుల కోసం తెగ కష్టపడుతున్న ఈ అందాల నిధి.. రీసెంట్ గా పవన్ కళ్యాణ్ హీరోగా వచ్చిన హరిహర వీరమల్లు సినిమాలో ఛాన్స్ కొట్టేసింది. ప్రస్తుతం మారుతీ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రాబోతున్న రాజాసాబ్ సినిమాలో కూడా నటిస్తోంది. ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఇటీవలే 'హరి హర వీరమల్లు' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఈ చిత్రంలో పంచమి అనే పాత్రలో నటిచింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దాన్నుంచి వీలైనంత త్వరగా బయటకు వచ్చిన నిధి.. ఎప్పటిలాగే సోషల్ మీడియాలో తన ట్రెండీ ఫొటోలతో సందడి చేస్తోంది. లేటెస్టుగా ఫ్లడ్ లైట్ల వెలుగులో రెడ్ డ్రెస్సులో మెరిసిపోతున్న కొన్ని పిక్స్ షేర్ చేసింది. అందాల భామ నిధి అగర్వాల్ తన గ్లామర్, స్టైల్‌తో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 'సవ్యసాచి' సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. 'మిస్టర్ మజ్ను', 'ఇస్మార్ట్ శంకర్' వంటి చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైంది. రెడ్ కలర్ స్ట్రాప్‌లెస్ గౌనులో మెరిసిపోతున్న ఆమె అందాలు ఇంటర్నెట్‌లో సెగలు పుట్టిస్తున్నాయి. ఫ్లడ్ లైట్ల వెలుగులో నిధి అగర్వాల్ ఇచ్చిన గ్లామర్ ఫోజులు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ వెరీ టాలెంటెడ్ నటిమణి నిధి అగర్వాల్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమెకు టాలీవుడ్ ఇండస్ట్రీ లో మొట్ట మొదటి విజయం ఈస్మార్ట్ శంకర్ మూవీ ద్వారా దక్కింది. ఈ సినిమాలో ఈమె తన అందాలతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఈ సినిమా ద్వారా ఈమెకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత ఈమెకు వరుస పెట్టి తెలుగు సినిమాల్లో అవకాశాలు రావడం మొదలు అయింది. ఇప్పటివరకు ఎన్నో తెలుగు సినిమాల్లో నటించిన ఈమెకు ఇస్మార్ట్ శంకర్ మూవీని మినహాయిస్తే ఏ సినిమా ద్వారా కూడా మంచి విజయం దక్కలేదు. ఈ బ్యూటీ ఇప్పటివరకు ఎన్నో సినిమాల్లో నటించింది. అందులో భాగంగా ఎన్నో సినిమాల్లో తన అందాలను ఆరబోసి కుర్ర కారు ప్రేక్షకులకు మంచి కిక్ ను ఎక్కించింది. కేవలం సినిమాల్లో మాత్రమే కాకుండా ఈ బ్యూటీ సోషల్ మీడియాలో కూడా అదిరిపోయే రేంజ్‌లో అందాలను ఆరబోస్తూ వస్తుంది.

తాజాగా ఈ బ్యూటీకి సంబంధించిన కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈమె అదిరిపోయే వెరీ హాట్ లుక్ లో ఉన్న మెరూన్ కలర్ డ్రెస్‌ని వేసుకొని తన ఎద అందాలు ప్రదర్శి తం అయ్యేలా ఫోటోలకు స్టిల్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఆ ఫోటోలు సూపర్‌గా వైరల్ అవుతున్నాయి.





శీరత్ కపూర్ ఒక భారతీయ చిత్ర నటి, తెలుగు సినిమా పరిశ్రమలో ప్రధానంగా పనిచేశారు. టచ్ చెసి చూడు, ఓక్క క్షనం వంటి ప్రముఖ సినిమాల్లో నటించారు. మరోసారి హాట్ ఫోటోలతో ఇంటర్నెట్?లో హీట్?ని పెంచింది సీరత్ కపూర్. ఈ భామ తన లేటెస్ట్ లుక్స్?ని ఇన్?స్టాలో పోస్ట్ చేసింది. గోల్డ్‌కలర్ మినీ ఫ్రాక్ వేసుకుని ఫోటోలకు హాట్?గా ఫోజులిచ్చింది సీరత్. గోల్డెన్ కలర్? హై హీల్స్?తో గ్లామ్ అప్ చేసింది. హెయిర్?ని సెమీ కర్ల్స్?తో స్టైల్? చేసి.. న్యూడ్ మేకప్? లుక్? వేసుకుంది. ఎలాంటి ఆభరణాలు లేకుండా కూడా స్టైలిష్?లుక్?ని పుల్? చేసింది. మన దగ్గర చాలా మంది కథానాయికలు మోడలింగ్ లో రాణించిన అనుభవంతో సినిమాల్లో ఎంట్రీ ఇస్తున్నారు. అలాంటి భామల్లో సీరత్ కపూర్ ఒకరు. కెరీర్ మొదట్లో అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా కొన్ని సినిమాలకు పనిచేసింది. ఆ అనుభవంతో సినిమాల్లో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది. కానీ కథానాయికగా పెద్ద బ్రేక్ మాత్రం రాలేదనే చెప్పాలి. అందుకే ఛాన్సుల కోసం హాట్ ఫోటో షూట్స్ ను నమ్ముకుంటుంది. తాజాగా స్విమ్మింగ్ పూల్లో టూ పీస్ బికినీలో రచ్చ లేపింది సీరత్ కపూర్. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది. రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది.. కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. అయితే ఈ సినిమాలన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ కాగా.. ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం అక్టోబర్ 10 2025





సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన మృణాల్ ఠాకూర్ ఆ సినిమాలో సీతగా నటించి తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుంది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించిన మృణాల్ ప్రస్తుతం డెకాయిట అనే సినిమాలో నటిస్తోంది. ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మృణాల్ తాజాగా తన ఇన్‌స్టాలో షేర్ చేసిన ఫోటోలు అందరినీ తెగ ఆకట్టుకుంటున్నాయి. తాజాగా మృణాల్ బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్‌లో దర్శనమిచ్చి, బల్గారి జువెలరీ ధరించి ఆ అభరణాలు హైలైట్ అయ్యేలా ఫోటోలకు పోజులివ్వగా ఈ డ్రెస్‌లో మృణాల్ చూపు తిప్పుకోనివ్వడం లేదంటూ అందరూ కామెంట్స్ చేస్తున్నారు. సీతారామం చిత్రంతో టాలీవుడ్‌లో అడుగుపెట్టింది మృణాల్ ఠాకూర్. తొలి సినిమాతోనే తెలుగు వారికి బాగా దగ్గరైన ఈ ముద్దుగుమ్మ స్టార్ డమ్‌ని అందుకున్నారు. ఆ తర్వాత వరుస సినిమాలతో హోరెత్తించారు. తొలుత బుల్లితెర  ద్వారా ఎంట్రీ ఇచ్చి తన కష్టంతో ఈ స్థాయికి చేరుకున్నారు. స్మాల్ స్క్రీన్ నుంచి హీరోయిన్‌గా ఎదిగేందుకు ఎన్నో అవమానాలు ఎదుర్కొని నేడు భారతీయ చిత్ర పరిశ్రమలో అత్యధిక పారితోషికం అందుకునే నటీమణుల్లో ఒకరిగా నిలిచారు . ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్న మృణాల్.. గ్లామర్‌తో పాటు స్టోరీ ఉన్న కథలతోనూ ఆకట్టుకుంటున్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం అక్టోబర్ 10 2025




బ్యూటీ కృతి శెట్టి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ మధ్య సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటున్న ఈ చిన్నది తాజాగా చీరలో తన అందచందాలతో అందరినీ ఆకట్టుకుంది. చీరలో గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. మరి మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి. ఉప్పెన సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన అందాల ముద్దుగుమ్మ కృతిశెట్టి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ఈ బ్యూటీ తన అంద చందాలతో ఎంతో మంది మదిని దోచేసింది. చిత్ర పరిశ్రమలోకి అడుగు పెడుతూనే బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది. మొదటి సినిమాతోనే 100 కోట్ల క్లబ్‌లో చేరి, స్టార్ హీరోయిన్ రేంజ్‌లో అందరినీ ఆకట్టుకుంటుంది. దీంతో ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్‌నే ఏలేస్తుందని అందరూ అనుకున్నారు. అనుకున్నట్లుగానే వరసగా అవకాశాలు అందిపుచ్చుకొని, వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. కానీ ఈ బ్యూటీకి అదృష్టం అంతగా కలిసి రాలేదు, చేసిన సినిమాలన్నీ చాలా వరకు డిజాస్టర్ అవ్వడంతో టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో కోలీవుడ్, మాలీవుడ్ చక్కేసి, అక్కడ వరసగా సినిమాలు చేస్తూ తన లక్కు పరీక్షించుకుంటుంది. అయితే ఈ బ్యూటీ అక్కడ కూడా వరసగా ఆఫర్స్ అందుకుంటున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో మాత్రం గుర్తింపు సంపాదించుకోవడం లేదని టాక్. ఇక ఏదీ ఎలా ఉన్నా ఈ ముద్దుగుమ్మ మాత్రం ఈ మధ్య సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ అయిపోయింది. తన గ్లామర్‌తో కుర్రకారును మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ చీరలో గ్లామర్ తో చంపేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం అక్టోబర్ 10 2025





**చిరంజీవి, వెంకటేష్, జాకీ ష్రాఫ్, ప్రభు, మరో 27 మంది స్టార్స్‌ని ఒకేచోట చేర్చిన 80s స్టార్స్ రీయూనియన్– స్నేహం, ఐక్యతను అద్భుతంగా చూపిన ఆత్మీయ వేదిక**

దక్షిణ భారత సినిమా పరిశ్రమలో ప్రతి సంవత్సరం ఎంతో అద్భుతంగా జరిగే "80s Stars Reunion" అక్టోబర్ 4, 2025న చెన్నైలో జరిగింది. మూడు సంవత్సరాల విరామం తర్వాత జరిగిన ఈ సమావేశం, అందరికీ అద్భుతమైన ఎమోషనల్ మూమెంట్‌గా నిలిచింది. గతేడాదే నిర్వహించాలనుకున్నా, చెన్నైలో జరిగిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఆ రీయూనియన్ వాయిదా పడింది. ఈసారి ఆ వేడుక స్నేహం, ఐక్యత, హృదయపూర్వకమైన సమావేశం విజయవంతంగా జరిగింది. రాజ్‌కుమార్ సేతుపతి, శ్రీప్రియ దంపతులు తమ ఇంట్లోనే ఈ రీయూనియన్‌ను ఆతిథ్యం ఇచ్చారు. లిస్సీ లక్ష్మి, పూర్ణిమ భాగ్యరాజ్, ఖుష్బూ సుందర్, సుహాసిని మణిరత్నం ఈ కార్యక్రమాన్ని కోఆర్డినేట్ చేశారు. ఇంటి ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ సమావేశం, ఆ తారల మధ్య ఉన్న నిజమైన అనుబంధాన్ని ప్రతిబింబించింది. మొత్తం 31 మంది నటులు ఈ రీయూనియన్‌లో పాల్గొన్నారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు హిందీ పరిశ్రమ నుండి కూడా స్టార్స్ వచ్చారు. సాయంత్రం అంతా నవ్వులు, జ్ఞాపకాలు, అనుభవాలు పంచుకుంటూ ఆత్మీయంగా గడిచింది. 80s స్టార్స్ రీయూనియన్ గురించి మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశారు. 80s స్నేహితులతో ప్రతి రీయూనియన్ మధుర జ్ఞాపకాల వీధిలో ఒక నడకలా ఉంటుంది. నవ్వులు, ఆప్యాయత, పాత జ్ఞాపకాలు తలుచుకుంటూ ఆనందం, ప్రేమతో గడుస్తుంది. ఎన్ని సార్లు కలిసినా, ప్రతి సారి కొత్తగా, మొదటిసారి కలిసినట్టే సంతోషంగా అనిపిస్తుంది' "ఈసారి ఇది ఉత్సవం కాదు," అని సుహాసిని మణిరత్నం అన్నారు. "ఇది సంవత్సరాలుగా పరిచయమైన స్నేహితుల కలయిక ఒకరికొకరు మద్దతుగా ఉండటానికి, కృతజ్ఞత తెలిపేందుకు," అని లిస్సీ లక్ష్మి తెలిపారు.



టాలీవుడ్‌లో ఎంతోమంది యంగ్ హీరోయిన్స్ దూసుకుపోతున్నారు. వరుసగా ఆఫర్స్ అందుకుంటూ రాణిస్తున్నారు. రితిక నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. రితికా నాయక్.. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించింది. ఆతర్వాత నటిగా మారి ప్రేక్షకులను అలరిస్తుంది. ఆమె ప్రధానంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పనిచేస్తుంది. టాలీవుడ్ లో ఎంతోమంది యంగ్ హీరోయిన్స్ దూసుకుపోతున్నారు. వరుసగా ఆఫర్స్ అందుకుంటూ రాణిస్తున్నారు. రితిక నాయక్.. నాని నటించిన హాయ్ నాన్న మూవీలో చిన్న పాత్రలో మెరిసింది. ఇక ఇప్పుడు ఈ బ్యూటీ క్రేజీ ఆఫర్స్ అందుకుంటున్నారు. 2023లో హాయ్ నాన్న చిత్రంలో నాని కూతురి పాత్రలో కనిపించింది. ఇటీవల విడుదలైన తెలుగు ఫాంటసీ చిత్రం మిరాయ్‌లో కథానాయికగా కనిపించింది. ఇందులో విభ పాత్రలో అందం, అభినయంతో కట్టిపడేసింది. ఆమె నటనపై ప్రశంసలు కురిపిస్తున్నారు మేకర్స్. మిరాయ్ చిత్రంలో తేజ సజ్జా, మంచు మనోజ్,శ్రియ కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్‌లు నిర్మించారు. బాక్సాఫీస్ బరిలో కలెక్షన్స్ రికార్డులు క్రియేట్ చేస్తున్న వంద కోట్ల ‘మిరాయ్’ మూవీలో హీరోయిన్ ఈ అమ్మాయే. ఆ సినిమా 150 కోట్లు కలెక్ట్ చేసింది. దాంతో రెండో సినిమాతో వంద కోట్ల సినిమాలున్న హీరోయిన్ క్లబ్బులో ఈ అమ్మాయి చేరింది.





రాశిఖన్నా అందాల సెగలు మామూలుగా లేవు. తన పదునైన అందాలతో కుర్రాళ్లకు వల వేస్తూనే ఉంది ఈ ఘాటు బ్యూటీ. తాజాగా మరోసారి రెచ్చిపోయింది. తెలుగులో ఎన్నో సినిమాల్లో నటించిన ఈ బ్యూటీకి.. ఇప్పుడు పెద్దగా ఛాన్సులు రావట్లేదు. అదే టైమ్‌లో బాలీవుడ్‌లో తెగ ప్రయత్నాలు చేసింది కానీ లాభం లేకుండా పోయింది. ఆమెకు అక్కడ పెద్దగా ఛాన్సులు రావట్లేదు. దీంతో బాలీవుడ్ ఫార్ములాను బాగానే పాలో అవుతుంది. అక్కడ ఛాన్సులు రావాలంటే అందాలను ఘాటుగా ఆరబోయాలి కదా. ఇప్పుడు అదే బాటలో పయనిస్తోంది. ఓ రేంజ్ లో అందాలను చూపిస్తూ రెచ్చిపోతోంది. తాజాగా పట్టుచీర పట్టు జాకెట్‌లో ట్రెడిషనల్ లుక్‌లో ఎంతో  అందంగా పూల ముడి వేసుకుని చెవులకి జుంకీలు చేతికి గాజులు.. మెడలో నెక్‌లేస్ ఇలా అంతా ట్రెడిషనల్ లుక్‌లో చాలా అందంగా ఆకర్షణీయంగా రెఢీ అయి అందరినీ ఆకర్షిస్తుంది. అందాలతో పాటు నడుము ఒంపులు చూపించింది ఈ బ్యూటీ. ఈ స్థాయిలో చూపించడంతో ఆమె అభిమానులు షాక్ అయిపోతున్నారు. ఆమె చేస్తున్న అందాల రచ్చకు అంతా ఫిదా అవుతున్నారు. గతంతో పోలిస్తే ఎన్నడూ ఈ స్థాయిలో అందాలను చూపించలేదు. మరి ఇంతగా చూపించినందుకు ఈ బ్యూటీకి ఛాన్సులు వస్తాయో లేదో చూడాలి. అందాల భామలు సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే.. సోషల్ మీడియాలో సమాజంలో జరిగే సంఘటనల పైన కూడా స్పందిస్తూ ఉంటారు.

హీరోయిన్ దివ్యభారతి తన ఫొటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. సుడిగాలి సుధీర్ కొత్త సినిమా గోట్‌తో దివ్య భారతి టాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తున్నారు. ఎల్లో డ్రెస్సులో మెరిసిపోతున్న దివ్యభారతిని ఈ ఫొటోల్లో చూడవచ్చు. **2021**లో వచ్చిన 'బ్యాచిలర్ (తమిళం)' అనే సినిమాతో దివ్యభారతి సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ సినిమా మంచి సక్సెస్‌ను సాధించింది. తమిళ భామ దివ్యభారతి త్వరలో సుధీర్ సరసన సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇవ్వనుంది. తాజాగా ఇలా హాట్ పోజులతో ఫోటోలు షేర్ చేసి అలరిస్తుంది. మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ హీరోగా నటించిన బ్యాచిలర్ సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది దివ్యభారతి. ఫస్ట్ మూవీతోనే రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయింది. అందం, అభినయంతో కుర్రకారును కట్టిపడేసింది. దీంతో ఈ అమ్మడుకు ఒక్కసారిగా ఫాలోయింగ్ పెరిగిపోయింది. **1992** జనవరి **28**న జన్మించిన దివ్యభారతి.. గ్రాడ్యుయేషన్ అనంతరం నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఫస్ట్ మూవీతోనే యువతలో ఎక్కడలేని క్రేజ్ సంపాదించుకుంది. బ్యాచిలర్ సినిమా తర్వాత ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ వచ్చాయి. మధిల్ మెల్ కాదల్, కింగ్ స్టన్, ఆసై, మహారాజా వంటి చిత్రాలతో మరోసారి ప్రేక్షకులను అలరించింది. ప్రస్తుతం తెలుగులో సుడిగాలి సుధీర్ సరసన అనే సినిమాలో నటిస్తుంది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్ ఆకట్టుకున్నాయి. తెలుగులో దివ్యభారతికి ఇదే ఫస్ట్ మూవీ. కొన్ని నెలలుగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ త్వరలోనే అడియన్స్ ముందుకు రాబోతుంది. అలాగే ఈ చిత్రం తర్వాత తెలుగులో ఈ బ్యూటీకి మరిన్ని ఆఫర్స్ రావడం ఖాయంగా తెలుస్తోంది. ఇక రీసెంట్ గా జీవి ప్రకాష్ తో కలిసి దివ్యభారతి నటిస్తున్న కింగ్ స్టన్ సినిమా ట్రైలర్ విడుదలైంది.



సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం అక్టోబర్ 10 2025




సౌత్ బ్యూటీ మాళవిక మోహన్ ట్రెడిషినల్ లుక్కులో అదరగొడుతోంది. పట్టుచీర, స్లీవ్ లెస్ బ్లౌజ్‌లో తన సొగసైన అందాలను చూపిస్తూ కుర్రాళ్ల చూపుల్ని తనవైపు ఆకర్షిస్తోంది. ఈఫోటోలను తన ఇన్‌స్టా హ్యాండిల్‌లో షేర్ చేసింది. 48గంటల్లోనే రెండున్నర లక్షల లైక్స్ వచ్చాయి. మాళవిక రీసెంట్‌గా చియాన్ విక్రమ్ తంగలాన్ సినిమాలో నెగిటివ్ రోల్‌లో యాక్ట్ చేసింది. అయితే ఆ సినిమా పెద్దగా హిట్ కాకపోవడంతో అమ్మడికి గుర్తింపు కరువైంది. మాళవిక లేటెస్ట్‌గా చేసిన ఫోటోషూట్‌లో నిజంగా అందాల భామగా కుర్రాళ్లను తెగ మురిపిస్తోంది. ప్రస్తుతం మాళవిక ప్రభాస్ పక్కన జోడి కట్టే ఛాన్స్ కొట్టేసింది. రాజా సాబ్ సినిమాలో ఫీమేల్ లీడ్ రోల్‌లో యాక్ట్ చేస్తోంది. ఎప్పుడూ హాట్ హాట్ స్టిల్స్, మోడ్రన్ డ్రెస్సుల్లో ఫోటోషూట్ చేసే మాళవిక ఈసారి సౌందర్యరాశిలా ..పెళ్లికూతురు గెటప్‌లో ముస్తాబై ఫోటోషూట్ చేసింది. ఇంత గ్లామర్ ఫోటోలు చూసి కుర్రవాళ్లు ఆమెకు ఎక్కడ పుట్టు మచ్చలు ఉన్నాయో కామెంట్ రూపంలో పోస్ట్ చేస్తున్నారు. మాళవిక నడుము మడతల్ని కూడా చూపిస్తూ ఫోటోషూట్ చేయడంతో.. అక్కడున్న పుట్టమచ్చ కుర్రాళ్ల కంట్లో పడింది. అంతే నీ నడుం మీద పుట్టమచ్చ ఉందంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 4.2 మిలియన్స్ ఫాలోవర్స్‌తో బుల్లెట్‌లా దూసుకెళ్తున్న మాళవిక... ఇప్పుడు తన అందాలు చూపిస్తూనే అబ్బాయిలకు నిద్రలేకుండా చేస్తోంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





కోమలీ ప్రసాద్ తెలుగు సినిమా పరిశ్రమలో ప్రధానంగా పనిచేశారు. ఆమె నెపోలియన్, నేను సీతాదేవి వంటి ప్రముఖ సినిమాల్లో పనిచేసింది. ఆమె మునుపటి థియేటర్లలోకి వచ్చిన చిత్రం 2017 సంవత్సరంలో నెపోలియన్. కొత్తగా టాలీవుడ్‌కి పరిచయమైన కోమలి ప్రసాద్ మాత్రం సోషల్ మీడియాలో అందాల ఆరబోతలో హద్దులు చెరిపేస్తోంది. అందంగా ఉండి కూడా అవకాశాలు రాకపోవడంతో లోదుస్తులు కనిపించేలా ఫోటోషూట్‌లు చేసి సోషల్ మీడియాలో షేర్ చేస్తోంది. సినిమా పరిశ్రమలో హీరోయిన్‌గా అడుగుపెట్టడం ఓ సవాల్ అయితే ..వచ్చిన అవకాశంతో మరిన్ని సినిమా ఆఫర్లు చేజిక్కించుకోవడం ప్రస్తుతం ఉన్న హీరోయిన్‌లకు ఇంకా పెద్ద సాహసంగా మారింది. అయితే నటన కంటే కూడా గ్లామర్ మీద ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారు నటీమణులు. ఈవిషయంలో కొత్తగా టాలీవుడ్‌కి పరిచయమైన కోమలి ప్రసాద్ మాత్రం సోషల్ మీడియాలో అందాల ఆరబోతలో హద్దులు చెరిపేస్తోంది. అందంగా ఉండి కూడా అవకాశాలు రాకపోవడంతో ఫోటోషూట్‌లు చేసి సోషల్ మీడియాలో షేర్ చేస్తోంది. టాలీవుడ్‌లో కొత్త హీరోయిన్‌లకు కొదవే లేకుండా పోయింది. పెద్ద హీరోల సినిమాల్లో అయినా యంగ్ హీరోల చిత్రాల్లోకి కొత్తగా ముద్దుగుమ్మల్ని పరిచయం చేస్తున్నారు టాలీవుడ్ దర్శకులు. రీసెంట్‌గా సక్సెస్ అయిన హిట్-2 మూవీలో నటించిన కోమలి ప్రసాద్ కూడా అంతే పాపులర్ ఫిగర్‌గా గుర్తింపు వచ్చింది. టాలీవుడ్‌లో హిట్ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన హిట్-2లో హీరో అడవి శేషు పక్కన అధికారిగా యాక్ట్ చేసిన కోమలి ప్రసాద్‌కి సినిమాలోని హీరోయిన్ మీనాక్షి చౌదరి కంటే కూడా గ్లామరస్ లేడీగా పేరు తెచ్చుకుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం అక్టోబర్ 10 2025 

కాంతారతో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ అందుకున్న రిషబ్ శెట్టి మోస్ట్ ఎవైటెడ్ ప్రీక్వెల్ కాంతార: చాప్టర్ 1తో వచ్చారు. ఈ చిత్రాన్ని ఆయన స్వయంగా దర్శకత్వం వహించి, నటించారు. ఇటీవల విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ అన్ని భాషలలో హ్యూజ్ బజ్ క్రియేట్ అంచనాలను భారీగా పెంచింది. ప్రఖ్యాత పాన్-ఇండియా నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 2న దసరాకు విడుదలయింది. విడుదలకు ముందు మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.

ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ మాట్లాడుతూ... ఇక్కడికి విచ్చేసిన పాత్రికేయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కాంతార చిత్ర బృందానికి, ముఖ్యంగా ఇక్కడికి విచ్చేసిన నా అభిమాన సోదరులందరికీ నమస్కారాలు. మా అమ్మమ్మ నాకు చిన్నప్పుడు నుంచే కొన్ని కథలు చెప్పడం మొదలు పెట్టింది. అప్పుడు నిజంగా  జరుగుతుందా ఈ కథ నిజమేనా కాదా ? ఇలా ఎన్నో డౌట్లు. కానీ అవి బాగా నచ్చేవి. ఆవిడ చెప్పినప్పుడల్లా చాలా ఇంట్రెస్ట్ వచ్చేది.  ఆ పింజుల్లి, గుడి ఘాట్ చిన్నప్పుడు నుంచి నాటుకు పోయింది. కానీ ఏనాడు అనుకోలేదు. చిన్నప్పుడు నేను విన్న ఆ కథల గురించి ఒక దర్శకుడు సినిమా తీస్తాడని. అతను మరెవరో కాదు నా బ్రదర్ రిషబ్ శెట్టి. నేను చిన్నప్పుడు విన్న కథ తెరపై చూసినప్పుడు నాకు మాటలు రాలేదు. కథ తెలిసిన నేనే అంత ఆశ్చర్య పోతే ఆ కథ తెలియని వాళ్ళు చూసి ఏమయ్యారో అదే కాంతార రిజల్ట్. చాలా అరుదైన దర్శకుడు రిషబ్. 24 క్రాఫ్ట్ లో అన్ని క్రాఫ్ట్స్‌ని ఆయన డామినేట్ చేయగలరు. రిషబ్ గారే లేకపోతే నిజంగా ఈ సినిమాని ఈ లెవెల్‌లో తీయగలిగేవారా అనిపిస్తుంది. ఉడిపి కృష్ణుడు గుడికి తీసుకెళ్లాలని మా అమ్మ కోరిక. రిషబ్  లేకపోతే ఆ దర్శనం అలా అయ్యేది కాదు. ఆ భాగ్యం కలిగేది కాదు. పనులన్నీ మానుకొని కుటుంబ సభ్యులు లాగా మాతో వచ్చారు.  సొంత కుటుంబ సభ్యులు లాగా చూసుకున్నారు. అక్కడికి వెళ్ళినప్పుడు కాంతార చాప్టర్ వన్ కోసం ఆయన ఎంత కష్టపడుతున్నారో చూసే అవకాశం దొరికింది. ఈ సినిమా  తీయడం అంత ఈజీ కాదు. ఒక గుడికి తీసుకెళ్లారు. నిజానికి ఆ గుడికి వెళ్ళడానికి మార్గమే లేదు. అలాంటి మార్గాన్ని క్రియేట్ చేసుకున్నారు. కాంతార రిషబ్ శెట్టి గారి డ్రీమ్. ఈ డ్రీమ్‌ని ఫుల్ ఫిల్ చేయడానికి హొంబలే ఫిల్మ్స్ సపోర్ట్ చేశారు. ఇండియన్ ఫిలిమ్స్ లో ఒక గొప్ప బ్లాక్ బాస్టర్ చిత్రంగా ఈ చిత్రం ప్రస్ఫుటంగా కనబడాలని మనస్ఫూర్తిగా దేవున్ని కోరుకుంటున్నాను. ఇక్కడికి వచ్చిన రిషబ్‌ని కాంతారా టీంని ఆశీర్వదించినందుకు మీ అందరికీ మనస్ఫూర్తిగా నా ధన్యవాదాలు. ఈ స్టేజ్ మీద మై డియర్ ఫ్రెండ్ ప్రశాంత్ కూడా ఉంటే బాగుండేది. ఈ సినిమా బిగ్ బిగ్ బ్లాక్ బస్టర్ అవుతుంది. అక్టోబర్ 2న తప్పకుండా థియేటర్‌కి వెళ్లి చూడండి. దయచేసి థియేటర్స్ లో ఎంజాయ్ చేయండి. మా రిషబ్ గారికి ఆయన పడిన కష్టానికి మీరందరూ ఆశీర్వాదం అందించండి. అందరికీ థాంక్యు.

హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి మాట్లాడుతూ.. మీ అందరి ప్రేమకు సపోర్టుకి ధన్యవాదాలు. ఈ వేడుక వచ్చిన అందరికీ థాంక్యూ సో మచ్. ఎన్టీఆర్ గారు నాకు ఫ్రెండు, బ్రదర్. ఆయనతో మాట్లాడుతున్నప్పుడు నాకు ఒక బ్రదర్ తో ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. ఈ వేడుక హైదరాబాదులో జరుపుకోవడం, ఈ వేడుకకు ఎన్టీఆర్ గారు రావడం చాలా ఆనందంగా ఉంది. తెలుగు ఆడియన్స్ కి హృదయపూర్వక నమస్కారాలు. ఈ వేడుకకి వచ్చిన ఎన్టీఆర్‌కి థాంక్యూ సో మచ్. ఈ సినిమాకి మీరందరూ సపోర్ట్ చేసి మంచి విజయాన్ని అందించాలని కోరుకుంటున్నాను. తప్పకుండా అక్టోబర్ 2న ఈ సినిమాని అందరూ థియేటర్స్ లో చూసి ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.

మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవి మాట్లాడుతూ... కాంతార ఎక్స్‌ట్రార్డినరీ. రిషబ్ లుక్ మైండ్ బ్లోయింగ్. ట్రైలర్ చూసిన తర్వాత ఇప్పుడే సినిమా చూడాలనే ఫీలింగ్ కలిగింది. ఈ సినిమా చూసిన ఒకరిద్దరూ ఎక్స్‌ట్రార్డినరీ సినిమా అని చెప్పారు. వాళ్ళు చెప్పింది మనస్ఫూర్తిగా నిజమవ్వాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా పాన్ ఇండియా లెవెల్‌లో చాలా పెద్ద నెంబర్స్ కలెక్ట్ చేస్తుందని బలంగా నమ్ముతున్నాను.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర















నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





ఐశ్వర్య రాజేష్